క్లుప్తంగా

హోంగార్డుకు నివాళి



కృష్ణారెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఏఆర్ అదనపు ఎస్పీ జనార్దన్‌రెడ్డి

కోదాడరూరల్ : కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న కృష్ణారెడ్డి గురువారం అకాల మరణం చెందారు. పట్టణంలోని కట్టకమ్ముగూడెం రోడ్డులో గల నివాసంలో ఆయన మృతదేహాన్ని ఏఆర్ అదనపు ఎస్పీ జనార్దన్‌రెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి హోంగార్డు సంక్షేమ నిధి నుంచి తక్షణ ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట ట్రాఫిక్ ఎస్‌ఐ మల్లేశం, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

'మైహోం' ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం



పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న పరిశ్రమ యూనిట్ హెడ్, జిల్లా పశు వైద్యాధికారి

మేళ్లచెరువు : మండలంలోని వేపలమాధవరంలో మైహోం సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో గురువారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాసరావు, పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఉత్తమ్‌సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువులకు, గొర్రెలు, మేకలకు, పెంపుడు జంతువులు, కోళ్లకు వ్యాక్సిన్లు వేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాలరాజు, మోహన్‌రెడ్డి, శ్రీనివాసరావు, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, పరిశ్రమ జీఎం నాగేశ్వరరావు, రత్నం, ఏజీఎం శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

గరిడేపల్లి : అనారోగ్యంతో మృతిచెందిన స్నేహితుడి కుటుంబానికి అతని మిత్రులు అండగా చేయూతనందించారు. గరిడేపల్లి మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన బత్తిని శోభన్‌బాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శోభన్‌బాబు స్నేహితులు రూ 63వేలను గురువారం అతని కుటుంబానికి అందజేసి అండగా నిలిచారు. కార్యక్రమంలో గురుస్వామి, మహేష్, వెంకన్న, బాలసైదులు, జానీ, అంజి, నవీన్, శ్రీను, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికపై విచారణ



విచారణ జరుపుతున్న అధికారులు

మునగాల : మండలంలోని తాడువాయి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలకు పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని, పథకాలకు అనర్హులను ఎంపిక చేశారని ఆరోపిస్తూ పలువురు గ్రామస్తులు జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రికి ఫిర్యాదు చేశారు. దీంతో ఆర్డీఓ సూర్యానారాయణ, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్ ఆధ్వర్యంలో గురువారం రెవెన్యూ, హౌసింగ్ అధికారులు ఇంటింటికీ తిరిగి విచారణ చేపట్టారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓ యాదయ్య, ఎంపీఓ దార శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ జెవిస్.మూర్తి, పంచాయతీ కార్యదర్శి రామ్‌నాయక్, స్థానిక నాయకులు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, సొంపంగు గోపి పాల్గొన్నారు.

ఘనంగా మహిళా భక్త సమాజం వార్షికోత్సవం



పూజలో పాల్గొన్న మహిళలు

మునగాల : మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర హనుమాన్ దేవాలయంలో మహిళా భక్త సమాజం ఏర్పాటై ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా గురువారం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయంలో విశేష పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళా భక్తులకు చీరలు అందజేశారు. ప్రతి మంగళవారం మహిళా భక్త సమాజం ఆధ్వర్యంలో శ్రీహనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు తూముల వీరస్వామి, గంధం అంజయ్య, కమిటీ సభ్యులు మీసేవ శర్మ, వేట సైదారావు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీకి ఘన నివాళి

స్వాతంత్య్ర సమరయోధుడు, జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని గురువారం కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్య్రం కోసం గాంధీజీ చేసిన ఉద్యమాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కోదాడలో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు



హుజూర్‌నగర్ : నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు, వాసవీ, వనితా క్లబ్ సభ్యులు



హుజూర్‌నగర్‌రూరల్ : గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి తదితరులు



మునగాలలో మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



మునగాలలో నివాళులర్పిస్తున్న తహసీల్దార్ అంజనేయులు, సిబ్బంది



నేరేడుచర్లలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వాసవీ, వనితా క్లబ్ సభ్యులు



చిలుకూరు: నారాయణపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో..

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేస్తున్న దాత, నాయకులు

హుజూర్‌నగర్ : వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని హుజూర్‌నగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం హుజూర్‌నగర్‌లో లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం తాజా మాజీ కౌన్సిలర్ బొల్లెద్దు ధనమ్మ జైలు స్వచ్ఛందంగా 30 మందికి హెల్మెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రైవేటు స్కూళ్ల కరస్పాండెంట్లు, ప్రతినిధులు తుమ్మ మల్రెడ్డి, కాకి శ్రీధర్ గౌడ్, ప్రేమ్ సాగర్, భూపాల్‌రెడ్డి, లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు దొంతిరెడ్డి సంజీవరెడ్డి, ఇంద్రారెడ్డి, శ్రీనివాసరాజు, రామిశెట్టి శ్రీనివాస్, సత్యనారాయణ, వివిధ ట్రస్టుల సభ్యులు సులువ చంద్రశేఖర్, కోడిమల లక్ష్మణ్, పారా సాయి నాయుడు, పిల్లి శివశంకర్, దగ్గుపాటి బాబురావు, వాహనాల, షోరూం, ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు, లారీ ఓనర్స్ అసోసియేషన్, స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

వరిపైర్లను పరిశీలించిన అధికారులు



తాడువాయిలో వరి పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు

మునగాల : మండలంలోని తాడువాయి గ్రామ పరిధిలో సాగు చేసిన వరి తక్కువ కాలంలోనే తల్లి కర్ర, పిల్ల కర్రలు ఈనే దశకు వచ్చాయని రైతులు తెలపడంతో గురువారం జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి, గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వరిపైర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ చైతన్య, జినేక్స్, అంకూర్‌తో పాటు మరికొన్ని కంపెనీలకు చెందిన సన్నరకం వరి విత్తనాలు డిసెంబర్ 10వ తేదీ లోపు నాట్లు వేయడం, విత్తనాలు చల్లుకోవడం మూలంగానే తల్లి కర్రలు, పిల్ల కర్రలు ఈనుతున్నాయని వివరించారు. వ్యవసాయ శాఖ యూనివర్సిటీ సిఫారసు మేరకు ఒక బస్తా యూరియా వేసి మరొక ఏడు నుంచి పది రోజుల వ్యవధిలో మరొకసారి ఇంకో బస్తా యూరియా చొప్పున వేసుకున్నట్లయితే నష్టాన్ని అధిగమించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ వ్యవసాయ సంచాలకులు ఎలయ్య, గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు నరేష్, కిరణ్, ఆదర్శ్, మండల వ్యవసాయాధికారి బుంగా రాజు, వ్యవసాయ విస్తరణాధికారి భవాని, రైతులు శివకృష్ణ, ఉపేందర్, నాగయ్య పాల్గొన్నారు.

నాణ్యతలేని విత్తనాలతో నష్టపోయాం

- సీడ్స్ కంపెనీ ఎదుట రైతు ఆందోళన



విత్తనాల కంపెనీ ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

గరిడేపల్లి : నాణ్యతలేని విత్తనాలతో నష్టపోయామని, తమకు న్యాయం చేయాలంటూ గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలోని ఓ విత్తనాల కంపెనీ ముందు గురువారం రైతులు ఆందోళన చేపట్టారు. పెన్‌పహాడ్ మండలం పొట్లపహాడ్, గరిడేపల్లి మండలం కుతుబ్‌షాపురం, పాలకీడు మండలం జాన్‌పహాడ్ గ్రామాలకు చెందిన రైతులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. విత్తనాల కంపెనీలో వరి విత్తనాలు కొనుగోలు చేసి నాటిన 20 రోజుల్లోనే తమ పంట పూర్తిగా నాశనమైందని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి విత్తనాలని చెప్పి నాణ్యత లేని విత్తనాలను సరఫరా చేసి మోసం చేశారని ఆగ్రహించారు. ఈ విషయమై సంస్థ యాజమానులతో మాట్లాడాలని ప్రయత్నిస్తున్నా.. తప్పించుకొని తిరుగుతున్నారని ఆరోపించారు. విత్తనాల కంపెనీకి తాళాలు వేసి వెళ్లిపోయారని.. నష్టపోయిన తమని ఎవరు ఆదుకుంటారని ప్రశ్నించారు. సంబంధిత అధికారులు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గజ్జి వెంకన్న, రేగంటి అరవింద్, వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులు వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి



సామూహిక జన్మదిన వేడుకల్లో పాల్గొన్న రిటైర్డ్ ఉద్యోగులు

కోదాడరూరల్ : రిటైర్డ్ ఉద్యోగులు తమ వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య సూచించారు. జనవరి నెలలో జన్మించిన రిటైర్డ్ ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలను గురువారం కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి జన్మదినం జరుపుకుంటున్న వారికి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కోదాడ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, అమృతారెడ్డి, రఘువరప్రసాద్, విద్యాసాగర్, పొట్టా జగన్మోహన్‌రావు ఉన్నారు.

నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ తనిఖీ



స్టేషన్ సామగ్రి పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

నేరేడుచర్ల : నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌ను గురువారం కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో రికార్డులను, స్టేషన్ సామగ్రిని పరిశీలించారు. కేసుల పురోగతిపై ఆరా తీశారు. ఆయన వెంట హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు, నేరేడుచర్ల ఎస్‌ఐ రవీందర్‌నాయక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

చర్చలు విఫలమైతే సమ్మె చేస్తాం

హుజూర్‌నగర్ : జీతాలు, అలవెన్స్ పెంపుపై చర్చలు విఫలమైతే సమ్మెకు దిగడానికైనా సిద్ధమని టీఆర్‌ఎస్‌కేవీ నాయకులు పి.ఉపేందర్, శీలం శ్రీను అన్నారు. గురువారం పట్టణంలో రైస్ మిల్లు డ్రైవర్ల, కార్మికుల గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల జీతభత్యాలు, 8 గంటల పని విధానం గురించి చర్చించారు. యూనియన్ నాయకులు సైదులు, పర్వతాలు, యర్రయ్య, తిరపయ్య, వెంకటరెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

గరిడేపల్లిలో 'స్పర్శ్ లెప్రసీ'

గరిడేపల్లి : కుష్టు వ్యాధిని ముందస్తుగా గుర్తించేందుకు గురువారం గరిడేపల్లిలో స్పర్శ్ లెప్రసీ అవగాహన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి నరేష్ మాట్లాడుతూ.. శరీరంపై స్పర్శ లేని మచ్చలు, మచ్చలపై చెమట పోయకుండా ఉన్నట్లయితే వాటిని అనుమానిత లక్షణాలుగా గుర్తించి వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆసుపత్రిలో ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో త్రిపురం అంజన్‌రెడ్డి, పీహెచ్‌ఎన్ శారద, సూపర్‌వైజర్స్ ఎస్.అంజయ్య, వెంకటరమణ, రెవెన్యూ, ఐసీడీఎస్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గరిడేపల్లిలో గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న వైద్య సిబ్బంది

పులిందర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషిచేయాలి



మునగాల : పులిందర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్యకర్తలు

మునగాల : డీవైఎఫ్‌ఐ డివిజన్ మాజీ నాయకుడు, నర్సింహులగూడెం మాజీ సర్పంచ్ జూలకంటి పులిందర్‌రెడ్డి ఆశయ సాధనకు పార్టీ కార్యకర్తలు కృషిచేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు షేక్ సైదా కోరారు. గురువారం మండలంలోని జగన్నాథపురంలో నిర్వహించిన పులిందర్‌రెడ్డి పదకొండవ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా పులిందర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు వీరబోయిన వెంకన్న, నాయకులు భూతం వెంకన్న, షేక్ ఖాజాబీ, దైద సైదులు, షేక్ ఖాదర్, చీమ సునీల్, వెంపటి స్టాలిన్, కోడి లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

పులిందర్‌రెడ్డి జీవితం యువతకు ఆదర్శం

గరిడేపల్లి : జిల్లాలో డీవైఎఫ్‌ఐ నిర్మాణంలో కీలక భూమిక పోషించిన మాజీ సర్పంచ్ పులిందర్‌రెడ్డి జీవితం నేటి యువతరానికి ఆదర్శమని డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి బోయల నవీన్ అన్నారు. గురువారం మండలంలోని వెలిదండ గ్రామంలో పులిందర్‌రెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల్పించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ జిల్లా కమిటీ నాయకులు కమల కిరణ్, యానాల రామారావు, గోపి, కాశయ్య, రాంబాబు, పెద్ద గోపి, చిన గోపి తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

హుజూర్‌నగర్ : ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్‌గౌడ్ ఆరోపించారు. గురువారం బీఆర్‌ఎస్ పిలుపు మేరకు హుజూర్‌నగర్‌లో గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే బుద్ధిని కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డికి కల్పించాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే హామీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ 420 రోజులు దాటినా ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు పరచకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు పి.ఉపేందర్, డాక్టర్ కేఎల్‌ఎన్ రెడ్డి, ములకలపల్లి రాంబాబు, పి.నరసింహారావు ఆర్.రాము, సత్యనారాయణ, జి.రాము, అంజి, శ్రీనివాసచారి, రఫీ, రామకృష్ణ, అఖిల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ చిత్రపటానికి వినతి

నేరేడుచర్ల : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేసేలా పాలకులకు బుద్ధి ప్రసాదించాలని కోరుతూ గురువారం నేరేడుచర్లలో బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు మహాత్మాగాంధీ చిత్రపటానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, నాయకులు రాపోలు నవీన్‌కుమార్, రాజేష్, రాములు, హుస్సేన్, శ్రీను, వెంకన్న, పిచ్చిరెడ్డి, కాశీనాథ్, కొణతం చిన వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కాపుగల్లులో..

కోదాడరూరల్ : మండలంలోని కాపుగల్లులో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి 420 రోజులు అవుతున్నా ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు జమ్మలమడి నారాయణరావు, శెట్టి సురేష్, ముత్తవరపు రమేష్, పొట్టా కిరణ్, జిల్లా బోస్‌బాబు, పాపారావు, నాగేశ్వరరావు ఉన్నారు.



హుజూర్‌నగర్ : గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



గరిడేపల్లి : పొనుగోడులో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



కోదాడరూరల్ : కాపుగల్లులో..



మఠంపల్లిలో..

బీఆర్‌ఎస్ నాయకుల నిరసన

మునగాల : కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాలయాపన చేస్తున్నందుకు బీఆర్‌ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం మునగాల మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు నిరసన తెలిపారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు తొగరు రమేష్, కందిబండ సత్యనారాయణ, ఉడుం కృష్ణ, తొగరు సీతారాములు, గోపిరెడ్డి నాగిరెడ్డి, ఎలక వెంకటరెడ్డి, నర్రా ఇంద్రశేఖర్‌రెడ్డి, మండవ సత్యనారాయణ, ఎల్‌పీ.రామయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బూటకపు హామీలతో అధికారంలోకి కాంగ్రెస్

గరిడేపల్లి : 420 బూటకపు హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్ అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వం వైఫల్యాలపై గురువారం మండలంలోని పొనుగోడు గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో కడియం వెంకటరెడ్డి, మాశెట్టి శ్రీహరి, రామ్ సైదులు, పెండెం వెంకటరాములు, బాణోతు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మఠంపల్లి : ఇచ్చిన హామీలు నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు మంచి బుద్ధి ఇవ్వాలని కోరుతూ మండల కేంద్రంలో గల మహాత్మాగాంధీ విగ్రహానికి బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు గురువారం వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మన్నెం శ్రీనివాసరెడ్డి, కోలాహలం లక్ష్మీనరసింహారాజు, కొండేటి సుధాకర్‌రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఎల్లావుల నాగయ్య యాదవ్, రామచంద్రయ్య, కొమ్ము సైదులు, సాముల పుల్లారెడ్డి, నరేష్, పరుశురాం, అయ్యప్ప, లక్ష్మయ్య, రాముడు, సైదులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరులో..

చిలుకూరు : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్‌ఎస్ నాయకులు ఆరోపించారు. ఎన్నికల్లో ప్రకటించిన పథకాలు అమలు చేయనందుకు గురువారం చిలుకూరులోని బాపూజీ శాఖా గ్రంథాలయంలో జాతిపిత గాంధీజీ విగ్రహానికి బీఆర్‌ఎస్ నాయకులు వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి అల్లి ఉపేందర్, మాజీ ఎంపీపీ కొండా అన్నపూర్ణ, నాయకులు షేక్ పాషా, అమరగాని లింగరాజు, రఫీ, చిలువేరు నర్సయ్య, మాదవరపు శ్రీనివాస్‌రావు, పిచ్చయ్య, ఓబులు, సైదయ్య, చేపూరి సైదులు, వీరయ్య, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో 'ఉపాధి' ఉద్యోగుల నిరసన



నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధి హామీ ఉద్యోగులు

నడిగూడెం : ఉపాధి హామీ పథకం ఉద్యోగులకు పే స్కేల్ వర్తింపజేయాలని, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలో ఉపాధిహామీ కార్యాలయం ముందు ఉపాధి హామీ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ, ఈసీ శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

4, 5 తేదీల్లో పీడీఎస్‌యూ సమావేశం

నేరేడుచర్ల : భద్రాచలంలో ఫిబ్రవరి 4, 5 తేదీల్లో జరిగే పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్ కోరారు. గురువారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కౌన్సిల్ సమావేశం వాల్ పోస్టర్‌ను ఆయన విడుదల చేసి మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో రూ.7500 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంటు పెండింగ్‌లో ఉండడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు మాతంగి విజయ్, అరుణ్, చక్రవర్తి, శివ, సంతోష్, శ్వేత, శృతి, నవ్య, అఖిల, వినయ్, సంజయ్, బన్నీ, సాయి, నవీన్, సల్మాన్, భాను తదితరులు ఉన్నారు.